నిత్యావసర సరుకుల పంపిణీ



మణికొండ: పేదలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించే సేవా కార్యక్రమాలు నిర్వాహకులకు మానసికంగా ఎంతో తృప్తినిస్తాయని మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కె. నరేందర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం లలిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంనగర్ కమ్యూనిటీ హాల్‌లో పేదలకు నిత్యావసర సరుకులను ఆయన పంపిణీ చేశారు. ఫౌండేషన్ నిర్వాహకులతో పాటు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ఎం.జితేందర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

భారతదేశాన్ని విశ్వగురువుగా చేసే దిశలో ఉన్నాం

రాయదుర్గం: భారతదేశాన్ని విశ్వ గురువుగా చేసే దిశలో ఉన్నామని మౌంట్‌ఆబూ బ్రహ్మకుమారీస్ సంస్థ సీనియర్ సభ్యురాలు రాజయోగిని ఉషాదీదీ స్పష్టం చేశారు. గచ్చిబౌలిలోని శాంతిసరోవర్ ప్రాంగణంలోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో 'సాధు సమ్మేళనం, దివ్య సమర్పణ అభినందన సభ' కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీస్ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పీఠాధిపతులు, సాధులతో కలిసి శాంతిసరోవర్ డైరెక్టర్ బికెకులదీప్‌దీదీ, మౌంట్‌ఆబూ బ్రహ్మకుమారీ స్ సంస్థ సీనియర్ సభ్యురాలు రాజయోగిని ఉషాదీదీ జ్యోతి వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అహింసా పరమో ధర్మ అని చాటి చెప్పిన సనాతన ధర్మాన్ని బ్రహ్మకుమా రీస్ సంస్థ సంపూర్ణంగా ఆచరిస్తుందని గుర్తు చేశారు.

ఫిరంగి నాలా ఆక్రమణలపై... హైడ్రా ఫోకస్!

శంషాబాద్‌లోని నాలాపై 46 అక్రమ కట్టడాలు

- గతంలోనే కలెక్టర్‌కు నివేదించిన అధికారులు
- అక్రమార్కుల గుండెల్లో గుబులు

శంషాబాద్: గతంలో తాగునీరు.. సాగు నీరందించిన ఫిరంగి నాలా అక్రమార్కుల కబ్జాలతో పలు ప్రాంతాల్లో కనుమరుగైపోయింది. అక్రమామార్కుల చెరలో ఉన్న ఫిరంగి నాలా ప్రక్షాళనపై ప్రభుత్వం ప్రక్షాళన చర్యలు చేపట్టాల్సిందిగా పర్యావరణ ప్రియులు పలుమార్లు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడిప్పుడే కదలిక మొదలవుతోంది. గతేడాది హైడ్రా దూకుడు కొనసాగుతున్న క్రమంలో ఫిరంగి నాలాపై ఉన్న కట్టడాల సంగతిపై స్థానిక అధికారుల పరిశీలనలో 46 అక్రమ కట్టడాలు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనే ఉన్నట్లు తేలింది. దీనిపై త్వరలోనే హైడ్రా తన పరిధిలోకి తీసుకుని ప్రక్షాళన చేసేందుకు సమాయత్తం మవుతున్నట్లు అధికార వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారుతోంది.

శంషాబాద్ పట్టణ పరిధిలో...

- షాబాద్ మండలం చందన్‌వెల్లిలో మొదలయ్యే ఫిరంగి నాలా శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాల మీదుగా పట్టణంలోని తొండుపల్లి, ఊట్‌పల్లి, మధురానగర్, ఆదర్శనగర్, ఆర్‌బీ నగర్, మిషన్ కంపౌండ్, సాతంరాయి నుంచి రాజేంద్రనగర్ సర్కిల్ గగన్‌పహాడ్ వైపు వెళ్తుంది. పట్టణంలో 2.8 కిలో మీటర్ల పొడవునా ఫిరంగి నాలా ఉంటుంది.
- శంషాబాద్ పట్టణ పరిధిలో ఇటీవల రెవెన్యూ, మున్సిపల్ విభాగాలు నిర్వహించే సర్వే నివేదిక ప్రకారం 46 కట్టడాలు పూర్తిగా నాలాపై ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని నాలా బఫర్‌జోన్‌లో కూడా నిర్మించినట్లు అధికారులు గుర్తించారు.
- ప్రధానంగా మధురానగర్, మిషన్ కంపౌండ్, సాతంరాయి పారిశ్రామిక వాడతో పాటు సాతంరాయిలో ఇటీవలే నిర్మాణం చేసిన బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్‌ల పరిధిలో కూడా ఫిరంగి నాలాను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు గుర్తించారు.
- ఇక్కడే ఓ చోట ఫిరంగి నాలాను కాస్తా రోడ్డుగా మార్చేసి ఏకంగా అడ్డుగా గోడలను నిర్మాణం చేసి ఏకంగా గేట్లు కూడా బిగించారు. మధురానగర్‌లో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఫిరంగి నాలాలోకి చొచ్చుకుని వచ్చిన కట్టడాలను కూడా తొలగించాలనే స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



సాతంరాయిలో ఫిరంగి నాలాకు అడ్డుగా ఏర్పాటు చేసిన ప్రహరీ



మధురానగర్ కాలనీలో రోడ్డు పక్కనే ఉన్న ఫిరంగి నాలాలో ఉన్న కట్టడాలు

మురుగు కాలువలా...

ఫిరంగి నాలాపై ఉన్న ఆక్రమణలు తొలగించడంతో పాటు అందులో డ్రైనేజీ నీరు కలవకుండా కూడా అధికారులు చర్యలు చేపట్టాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.వా నాలా కాస్తా మురుగు కాలువగా మారడంతో పట్టణంలో అనేక బస్తీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వివరాలు సేకరించిన హైడ్రా...

పదిహేను రోజుల క్రితం హైడ్రా అధికారులు ఫిరంగి నాలాకు సంబంధించిన వివరాలను ఇరిగేషన్ అధికారుల నుంచి సేకరించారు. అలాగే అక్రమంగా ఉన్న కట్టడాలపై ఉన్న నివేదికను కూడా పరిశీలించినట్లు సమాచారం. నాలాకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రక్షాళనకు ప్రత్యేక కార్యచరణ తీసుకునేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.



ఇది రోడ్డుకాదు.. ఫిరంగి నాలానే.. ఫిరంగి నాలాను రోడ్డుకు ఉపయోగిస్తున్న పరిశ్రమలు.. బహుళ అంతస్థుల యజమానులు

చిత్రపురిలో నిధిఅగర్వాల్ పూజలు



మణికొండ: చిత్రపురి కాలనీలో ఆదివారం నిర్వహించిన కనకదుర్గ అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ప్రముఖ సినీ హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగంగా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించటం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. తను హీరోయిన్‌గా నటించిన హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని అమ్మవారికి పూజలు చేశానన్నారు. ఆర్‌టీఐ కమిషనర్ సృజన, పీవీ శ్రీనివాస్, ఫిల్మ్ చాంబర్ నాయకులు భరత్‌కుమార్, దామోదరప్రసాద్, ప్రసన్నకుమార్, సి.కల్యాణ్, భరద్వాజ్, ఎస్.శంకర్, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పూజలు, ఉత్సవాల్లో పాల్గొన్నారు.

ఉమ్రా బయలుదేరిన యాత్రికులు



శంషాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు చెందిన మరో యాభైమంది యాత్రికుల బృందం ఆదివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఉమ్రా యాత్రకు బయలుదేరారు. శంషాబాద్ విమానాశ్రయంలో యాత్రికులకు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు పూలమాలలతో సత్కరించి యాత్ర సజావుగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్రా యాత్రను అల్‌మిజాన్ సంస్థ నిర్వాహకులు ఫయాజ్ అలీ పర్యవేక్షిస్తున్నారు.

నేడు పాతబస్తీలో అమ్మవారి ఘటాల పరిసమాప్తి ఊరేగింపు

చార్మినార్: పాతబస్తీలో 21న నిర్వహించే అమ్మవారి ఘటాల సామూహిక ఊరేగింపునకు పోలీసులు అదనపు బలగాలతో బందోబస్తును కొనసాగించనున్నారు. ఇప్పటికే అవసరమైన పోలీసు బృందాలను రంగంలోకి దింపి శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా పాతబస్తీలో సోమవారం నిర్వహించనున్న ఘట పరిసమాప్తి సామూహిక ఊరేగింపును సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు అందచనా వేయనున్నారు. ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి.



బుద్వేల్‌లో తొట్టెల ఊరేగింపు



మణికొండ పోచమ్మకు పూజలు చేస్తున్న భక్తులు..



పుప్పాలగూడలో మున్సిపల్ మాజీ చైర్మన్...



మణికొండ క్వార్టర్స్‌లో...



కోకాపేటలో...



మంచిరేవులలో...



చిత్రపురిలో సినీ నటుడు జేడీ చక్రవర్తి...



నెక్నాంపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు



మణికొండలో...

బోనం.. వైభోగం

- భక్తులతో హోరెత్తిన గ్రామాలు
- బోనాల సమర్పణతో సందడిగా అమ్మవారి ఆలయాలు
- తొట్టెలు, పలహారపు బండ్ల ఊరేగింపులు
- శివసత్తుల శిగాలు, పోతురాజుల విన్యాసాలు

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఆదివారం గ్రామదేవతలకు ప్రజలు ఘనంగా బోనాలను సమర్పించారు. బోనాల పండగ సందర్భంగా మణికొండ, నార్సింగి, బండ్లగూడ, శంషాబాద్ మున్సిపాలిటీలతో పాటు రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ డివిజన్‌లలోని అమ్మవారి దేవాలయాలను అందంగా ముస్తాబు చేశారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున దేవాలయాలకు చేరుకుని అమ్మవార్లకు బోనం నైవేద్యాలను సమర్పించారు. కొందరు కోడి పుంజులు, మేకపోతులను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాత బోనాల పూజలతో మొదలైన ఉత్సవాలు తొట్టెలలు, పలహారం బండ్ల ఊరేగింపులు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలతో పలు గ్రామాలలో బోనాలను సామూహికంగా తీసుకెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. తమ గ్రామాల ప్రజలతో పాటు తమ కుటుంభాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. దేవాలయాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయాల వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. -రాజేంద్రనగర్ జోన్ బృందం



కట్ట మైసమ్మ అమ్మవారు



బోనంతో యువతి..



బండ్లగూడలోని పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్..



బోనాలతో చిన్నారులు...



శివరాంపల్లిలో యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి



హైదర్‌గూడలో తొట్టెల ఊరేగింపులో భక్తులు...



పూజలందుకుంటున్న పోచమ్మ



పుప్పాలగూడలో బోనంతో మహిళ



కాళీమందిర్ బోనాల వేడుకల్లో భక్తులు...



బిజిలి అమ్మవారి ఆలయంలో...



హైదర్‌గూడలో బోనంతో భక్తులు



బాలాజీనగర్ కాలనీలో తొట్టెల ఊరేగింపు



శివరాంపల్లిలో కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్



రాజేంద్రనగర్‌లో తొట్టెల ఊరేగింపు



బృందావన్ కాలనీవాసులు



కోకాపేట తొట్టెల ఊరేగింపులో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, జైపాల్‌రెడ్డి



పోతరాజులతో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్



శంషాబాద్ మండలం పిల్లోనిగూడలో...



సుల్తాన్‌పల్లిలోని ముత్యాలమ్మ ఆలయంలో...



మైలార్‌దేవ్‌పల్లిలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



చిత్రపురి బోనాల ఉత్సవాల్లో అధ్యక్షుడు అనిల్‌కుమార్